
సాక్షి
బాపట్ల
ఆదివారం । 31 । మార్చి । 2024

I



'రుక్మిణీ హరణం'లో స్వామి దర్శనం

మంగళగిరి : నగరంలోని లక్ష్మీనృసింహస్వామి శనివారం రుక్మిణీహరణం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.



సాగర్ నీటి మట్టం

విజయపురిసౌత్: సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 513.50 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆది)	సహరి (సోమ)
బాపట్ల	6.26	4.46
గుంటూరు	6.26	4.46
నరసరావుపేట	6.28	4.48

న్యూస్‌రీల్

రాములోరి కల్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం

పసుపు దంపుడులో పాల్గొన్న చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ దంపతులు



చీరాల అర్బన్: భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి వినియోగించే తలంబ్రాలను ప్రతి ఏటా చీరాల వాసులు తయారు చేసి పంపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈఏడాది తలంబ్రాల తయారీకి వినియోగించే పసుపు దంపుడు కార్యక్రమాన్ని శనివారం చీరాల పట్టణం పాపరాజుతోటలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ఆయన సతీమణి కరణం గీత హాజరై పసుపు దంచారు. అలానే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి తలంబ్రాలు కలిపారు. కార్యక్రమంలో రఘురామ భక్త సేవాసమితి అధ్యక్షులు పాత్తూరి బాలకేశవులు, భక్తులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామి హుండీ ఆదాయం రూ.50.97 లక్షలు



మంగళగిరి: నగరంలో వేంచేసిఉన్న లక్ష్మీనృసింహస్వామి మూడు నెలల హుండీ ఆదాయం రూ.50,97,560 సమకూరినట్లు ఆలయ ఈఓ ఏ రామకోటిరెడ్డి తెలిపారు. ఆలయ దిగువ సన్నిధి ఆలయ ముఖ మండపంలో శనివారం స్వామి వారి ఎగువ, దిగువ సన్నిధుల హుండీలతోపాటు ఘాట్ రోడ్డుపై వేంచేసి ఉన్న పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలను లెక్కించారు. ఎగువ సన్నిధిలో రూ.22,64,753, దిగువ సన్నిధిలో రూ.27,34,753, వేంకటేశ్వరస్వామి ఆలయం రూ.62,211, అన్నదానం కోసం రూ.36,098 ఆదాయం చేకూరినట్లు తెలిపారు. గత మూడు నెలల కంటే రూ.9,49,179 అధికంగా ఆదాయం సమకూరిందని తెలిపారు. హుండీ లెక్కింపును సీతానగరం గ్రూపు దేవాలయాల ఈఓ బి.శివారెడ్డి పర్యవేక్షించారు.

సాగర్‌ను సందర్శించిన దమ్మా ఫౌండేషన్ సీఈఓ

విజయపురిసౌత్: అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను శనివారం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దమ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ శ్రీలంక బౌద్ధ గురువు నివిటి గాల బంతే ఆధ్వర్యంలో శ్రీలంకకు చెందిన సుగత కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మహా లడువే నంద రతన బంతే సందర్శించారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధ వనాన్ని సందర్శించిన వీరు బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి, వందన సమర్పించిన అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో శ్రీలంక బౌద్ధ సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేశారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించి అక్కడ భద్రపరిచిన బుద్ధ ధాతువు వీక్షించి ప్రార్థనలు చేశారు. వీరి వెంట సికింద్రాబాద్ ఆనంద బుద్ధ విహార సంఘ పాల బంతే, ఏలే నాగన్న, నాగార్జునకొండ మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

పోలీసు కంట్రోల్ రూమ్‌కు వీడియో



ఇంకొల్లు (చినగంజాం): తాను ఆత్మహత్య చేసుకోబోతున్నానంటూ ఓ యువకుడు పంపిన వీడియో ఆధారంగా చేసుకొని ఆ యువకుడి నిండు ప్రాణాలు కాపాడారు పోలీసులు. అందిన వివరాల మేరకు.. ఇంకొల్లు సర్కిల్ పరిధిలోని కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన కట్టా లోకయ్య కుమారుడు కట్టా సుబ్బారావు తాను ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నానంటూ పోలీసు కంట్రోల్ రూమ్‌కు వీడియో పంపించాడు. సమాచారం తెలుసుకున్న ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు కారంచేడు హెడ్‌కానిస్టేబుల్ జీవీ బ్రహ్మనందం, ఎస్ శరత్‌బాబు, సిబ్బంది అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా బాధితుడిని గుర్తించారు. అనంతరం అతడిని పట్టుకొని ఆత్మహత్య ప్రయత్నాన్ని నివారించారు.

గెలిచేది.. నిలిచేది వైఎస్సార్ సీపీనే..

- రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి
- అద్భుతమైన మేనిఫెస్టోతో ఎన్నికలకు రెడీ
- చిలకలూరిపేటలో వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అయోధ్యరామిరెడ్డి. వేదికపై ఎంపీ అభ్యర్థి అనిల్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్ తదితరులు

చిలకలూరిపేట: ప్రజలకు పూర్తి మేలు చేసే అద్భుతమైన మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళుతున్నామని.. రాష్ట్రంలో గెలిచేది, నిలిచేది వైఎస్సార్ సీపీనేనని పార్టీ రీజినల్ కో‌- ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పట్టణంలోని ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీఖానాలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపారని చెప్పారు. దీంతో రాష్ట్రంలో ప్రతి ఇంటికీ మేలు జరిగిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఓటు అడిగే హక్కు, అధికారం మనకుందని తెలిపారు. రాజకీయ అనుభవం ఉన్న ఇద్దరు నాయకులు అనిల్‌కుమార్ యాదవ్, కావటి మనోహర్‌నాయుడు పోటీ చేస్తున్నారని, వీరి వల్ల నియోజకవర్గానికి, ప్రజలకు కచ్చితంగా మేలు జరుగుతుందని వెల్లడించారు.

ఇద్దరి గెలుపే లక్ష్యం

పార్టీ కృష్ణా, ఎన్‌టీఆర్ జిల్లాల రీజినల్ కో‌-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ కార్యకర్తల కష్టాలు తెలిసిన ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడును గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆదర్శపాలన కొనసాగుతున్నదని వివరించారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దాం

నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని, మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. ఏ అవకాశాలను జారవిడుచుకోకుండా సైనికుల్లా పనిచేస్తే విజయం మనదేనని పేర్కొన్నారు. పార్టీ శాశ్వతమని, కార్యకర్తలే అసలైన నాయకులని వెల్లడించారు. పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే పనుల కోసం కార్యకర్తలు రావాల్సిన అవసరం లేదని, కష్టపడ్డవారిని వెతికివెతికి సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. నూటికి నూరు శాతం తిరిగి జగన్ సీఎం కావడం ఖాయమని, ఆయన కోసం పనిచేస్తున్నామని భావించి ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు.

మాటల గారడీ నమ్మవద్దు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి మాట్లాడుతూ ఎన్నికలు వస్తే టీడీపీ అధినేత చంద్రబాబు మాటల గారడీ చేస్తాడని... ఆకాశపెట్టే అబద్ధాలు అద్భుతంగా చెబుతాడన్నారు. ఆయన మాటల గారడీ ఎవరూ నమ్మవద్దని ప్రజలకు సూచించారు. జగన్ తిరిగి సీఎం అయితేనే పేదల జీవితాలు బాగుపడతాయన్న విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయ భాస్కరరెడ్డి, గుంటూరు నగర డెప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు చిల్లపల్లి మోహన్‌రావు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గాదె సుజాత, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ అనూష, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, ఎంపీపీలు దేవినేని శంకరరావు, తలతోటి రాణి, పిడతల ఝాన్సీ, జెడ్పీటీసీ సభ్యులు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, మండలాల అధ్యక్షులు గుత్తా యాములయ్య, ఘంటా శంకరరావు, మద్దూరి కోటిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

మనమే పోటీ చేస్తున్నాం అనుకోవాలి

గిరిధర్



ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త ఎన్నికల్లో మనమే పోటీ చేస్తున్నాం అనే భావనతో పనిచేస్తే విజయం నల్లేరు మీద నడక వంటిదని తెలిపారు. తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌ను చేసుకోవాలంటే ఇక్కడ కావటి మనోహర్‌నాయుడును గెలిపించాలని, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు అత్యధిక మెజార్టీ తీసుకురావాలని పిలుపు నిచ్చారు.

జగనన్న మాట.. మనోహర్ బాట



నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ తాను జగనన్న సైనికుడని... జగనన్న మాటే మనోహర్ బాటని పేర్కొన్నారు. ఇటీవల సీఎం వైఎస్. జగన్ పిలిచి చిలకలూరిపేటలో పోటీ చేయాలని ఆదేశించారని, ఆయన మాట ప్రకారం ఇక్కడికి వచ్చానని తెలిపారు. నియోజకవర్గంపై వైఎస్సార్ సీపీ పతాకం ఎగురవేయడమే లక్ష్యంగా అందరి ఆశీస్సులతో కృషి చేస్తానని వెల్లడించారు. గతంలో పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా మూడున్నర సంవత్సరాలు వ్యవహరించానని గుర్తు చేశారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంతో మంది బడా పారిశ్రామిక వేత్తలు, నాయకులు గుంటూరు నగర మేయర్ పదవి కోసం ప్రయత్నించారని చెప్పారు. అయినా జగనన్న ఇచ్చిన మాట ప్రకారం తనకు పదవి కట్టబెట్టారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన తనకు వారి కష్టాలు తెలుసనని, వారికి ఎలా గౌరవించుకోవాలో కూడా తనకు తెలుసునని, కార్యకర్తల ఆకాంక్ష మేరకు పని చేస్తానని పేర్కొన్నారు.

సీసీఎస్ ఎస్ఐపై కేసు నమోదు

చీరాలరూరల్: చీరాల రైల్వేస్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సీసీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐపై చీరాల జీఆర్పీ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. జీఆర్పీ ఎస్ఐ సీహెచ్ కొండయ్య తెలిపిన వివరాల మేరకు.. చీరాలకు చెందిన బి.మాణిక్యరావు నెల్లూరులోని సీసీఎస్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. శుక్రవారం అతడు తన విధులను ముగించుకుని మధ్యాహ్న సమయంలో చీరాల రైల్వేస్టేషన్‌లో జన శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు దిగాడు. ఈ క్రమంలో ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ మౌనిక రైల్వేస్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. ఇంతలో ఎస్ఐ మాణిక్యరావు మహిళా కానిస్టేబుల్‌ను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించాడు. గమనించిన ఆమె తనను ఎందుకు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించావని మాణిక్యరావును ప్రశ్నించింది. ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో ఆమె అతని వద్ద సెల్‌ఫోన్ లాక్కుని పరిశీలించి జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మాణిక్యరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండయ్య తెలిపారు.

1 నుంచి కేంద్రియ విద్యాలయ ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

బాపట్ల: సూర్యలంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ ఆవరణలోని కేంద్రీయ విద్యాలయంలో రెండు నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ మృదుల తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఏప్రిల్ 1నుండి 10వరకు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల జనన ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ, విద్యార్థి పేరుతో కుల ధ్రువీకరణ పత్రం, వెనుకబడిన తరగతుల వారైతే ఓబిసి సర్టిఫికెట్, తల్లి, తండ్రి, విద్యార్థి ఆధార్ కార్డు, బ్లడ్ గ్రూప్ సర్టిఫికెట్, విద్యార్థి పాస్‌పోర్టు సైజు ఫొటో, విద్యార్థి పాఠశాల బదిలీ పత్రం (టిసి) తీసుకుని రావాలని సూచించారు.

నిబంధనలను తుంగలో తొక్కిన ధూళిపాళ్ల

- సంగం డెయిరీ బోర్డు సమావేశానికి ఎన్నికల గుర్తుతో హాజరు
- ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని కోరుతున్న రైతులు



మీడియాతో మాట్లాడుతున్న నరేంద్ర

పొన్నూరు: పాడి రైతులకు చెందిన సంగం డెయిరీలో తెలుగుదేశం పార్టీ రాజ్యమేలుతోంది. ఆ డెయిరీలో వేల మంది పాడి రైతులు పార్టీలకతీతంగా సభ్యత్వం కలిగి ఉన్నారు. సంగం డెయిరీ చైర్మన్‌గా కొనసాగుతున్న ధూళిపాళ్ల నరేంద్ర పొన్నూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా ఉన్నారు. శనివారం డెయిరీ ఉద్యోగులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి నరేంద్ర చైర్మన్ హోదాను మరిచి టీడీపీ అభ్యర్థిగానే పాల్గొన్నారు. టీడీపీ ఎన్నికల గుర్తు సైకిల్ ఉన్న టీ షర్టు ధరించి సమావేశానికి హాజరయ్యారు. దీంతో పాడి రైతులకు సంబంధించి అభివృద్ధి, డెయిరీ ఆదాయ లావాదేవీలపై జరిగిన సమావేశంలో టీడీపీ అభ్యర్థిగా నరేంద్ర పాల్గొనడం పట్ల బోర్డు డైరెక్టర్లు, ఉద్యోగుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. సమావేశం అనంతరం మీడియాతో నరేంద్ర మాట్లాడుతున్న వీడియోలు వైరల్ కావడంతో నరేంద్ర వ్యవహారశైలి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ హోదాలో పాల్గొనాల్సిన నరేంద్ర, టీడీపీ గుర్తుతో హాజరుకావడం విమర్శలకు తావిస్తోంది. సంగం డెయిరీలో జరిగిన సమావేశం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉందని సంబంధిత ఎన్నికల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.



విలేకరులకు అందజేసిన గిఫ్ట్ బాక్సులు

విలేకరులకు తాయిలాలు..

సమావేశంలో పాల్గొన్న విలేకరులకు ధూళిపాళ్ల నరేంద్ర తాయిలాలు అందజేశారు. పార్టీ గుర్తుతో పాల్గొన్న నరేంద్ర ఏ హోదాలో గిఫ్ట్ బాక్స్‌లు అందజేశారో తెలియక విలేకరులు సతమతమయ్యారు.

టెన్త్ స్పాట్ వాల్యుయేషన్‌కు ఏర్పాట్లు పూర్తి

- ఏప్రిల్ ఒకటి నుంచి 8వ తేదీ వరకు నిర్వహణ
- మూల్యాంకన విధులకు 1,200 మంది ఉపాధ్యాయులు
- ఎనిమిది రోజుల్లో రెండు లక్షల స్క్రిప్టులకు మూల్యాంకనం
- స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం గుంటూరు నుంచి పెదకాకానికి మార్పు
- రేపు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో రిపోర్టు చేయాలి: డీఈవో శైలజ

గుంటూరు ఎడ్యుకేషన్: టెన్త్ స్పాట్ వాల్యుయేషన్‌కు గుంటూరు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఎనిమిది వరకు జరగనున్న స్పాట్ వాల్యుయేషన్ విధులకు గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1,200 మంది ఉపాధ్యాయులను నియమించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు సంబంధించిన రెండు లక్షల జవాబు పత్రాలను ఎనిమిది రోజుల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మూల్యాంకనం చేయాల్సి ఉంది. సబ్జెక్టుల వారీగా అవసరమైన ఉపాధ్యాయులను చీఫ్ ఎగ్జామినర్, ఎగ్జామినర్, స్పెషల్ అసిస్టెంట్లుగా నియమిస్తూ, వారికి ఆర్డర్ కాపీలను పంపిన విద్యాశాఖాధికారులు వారిని విధుల నుంచి రిలీవ్ చేయాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన రెండు లక్షల స్క్రిప్టులకుగాను, ప్రతి ఉపాధ్యాయుడు రోజుకు 40 చొప్పున పేపర్లను మూల్యాంకనం చేయాల్సి ఉంది. మూల్యాంకన విధుల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులే ఉంటారు. విధులకు నియమితులైన ఉపాధ్యాయులు సోమవారం ఉదయం 9.00 గంటలకు గుంటూరు శివారు పెదకాకానిలోని అమెరికన్ ఆంకాలజీ సెంటర్ పక్కన ఉన్న సెయింట్ జోసఫ్ సీబీఎస్ఈ హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో రిపోర్టు చేయాలని డీఈవో పి.శైలజ ఆదేశించారు. విధులకు హాజరు కానున్న ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటి వరకు గుంటూరు నగరంపాలెంలోని స్టాల్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తూ వచ్చిన స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో టాయిలెట్ల కొరత ఉండేది. దీంతో ప్రధానంగా మహిళా ఉపాధ్యాయినులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో ప్రస్తుత ఏడాది అన్ని వసతులు కలిగిన పాఠశాలను ఎంపిక చేశారు.



స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేసిన సెయింట్ జోసఫ్ సీబీఎస్ఈ హైస్కూల్

నోటా... వాటా గణనీయం

- ఏటేటా పెరుగుతున్న అభ్యర్థుల తిరస్కరణ ఓటు
- 2014 సార్వత్రిక ఎన్నికల్లో నోటాకు వచ్చిన ఓట్లు 4,295
- 2019లో ఎన్నికల్లో రెట్టింపు దాటిన ఓట్లు 10,475
- జిల్లాలో కొన్ని నియోజకవర్గాలో అభ్యర్థులకు నోటా కంటే తక్కువ నమోదు
- అభ్యర్థులను భయపెడుతున్న నోటా బటన్



సత్తెనపల్లి/దాచేపల్లి : నోటా .. ఈ పదం ఎక్కువగా ఎన్నికల సమయంలో వినపడుతూ ఉంటుంది. ఈవీఎం మిషన్లపై చివరగా ఉండే ఈ నోటా గురించి నిరక్షరాస్యులకు తెలియక పోవచ్చేమో గానీ అక్షరాస్యులకు మాత్రం దాదాపుగా అందరికీ గుర్తుంటుంది. అయితే, ఈ గుర్తు ఎవరికీ సంబంధించింది కాకపోయినా ఎన్నికల కమిషన్ ఓటు వేయడంలో దీనికి చోటు కల్పించింది. పార్టీలకు సంబంధించి నచ్చని అభ్యర్థులు చాలామంది ఓటు వేయకుండా మిన్నకుండిపోతున్నారు. ఇలాంటి వారు సైతం ఓటు హక్కును వినియోగించు కోవడంతో పాటు తమకు ఏ పార్టీ అభ్యర్థి నచ్చలేదని చెప్పడానికి వీలవుతుంది. ఈ క్రమంలో ఈవీఎంలపై ఉన్న నోటా బటన్‌ను నొక్కవచ్చు. దీన్ని ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఎన్నికల్లో నొక్కే వారి సంఖ్య పెరుగుతూ వస్తోంది.

నోటా అంటే?

నోటా(నన్ ఆఫ్ ది అబో) అంటే .. పైన నిలబడిన వ్యక్తుల్లో ఎవరూ కాదు అని అర్థం. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులలో ఎవరూ నచ్చలేదని చెప్పేందుకు ఎన్నికల సంఘం దీన్ని తీసుకొచ్చింది. పోలింగ్ శాతం పెంచడంతో పాటు ఓటర్లు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పే అవకాశం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చాలామంది నోటాను ఎంచుకున్నారు. నోటా ప్రభావం జిల్లాలో ఎక్కువగానే ఉంది. ఎన్నికలు జరిగిన ప్రతిసారి నోటాకు పడుతున్న ఓట్ల సంఖ్య పెరుగుతుండడం గమనార్హం. ఎంతలా అంటే పలుపోట్ల అభ్యర్థుల తలరాతను మార్చే అంతలా ఉంది. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో కొందరి కంటే నోటాకే ఓట్లు ఎక్కువగా పడ్డాయంటే అర్థం చేసుకోవచ్చు.

పెరుగుతున్న ఆదరణ

2014 ఎన్నికల నుంచి నోటాకు ఆదరణ పెరుగుతూ వస్తోంది. బరిలో ఉన్న అభ్యర్థులు ఎవరు నచ్చకపోతే ఓటర్లు నోటా బటన్ నొక్కేస్తున్నారు. 2014లో తొలిసారిగా నోటాను బ్యాలెట్ షీట్‌లో చేర్చారు. ఈ ఎన్నికల్లో పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నోటాకు 4,295 ఓట్లు పోలైతే ... 2019లో 10,475 పోలయ్యాయి. 2014లో మొత్తం ఏడు నియోజకవర్గాల నుంచి 97 మంది అభ్యర్థులు బరిలో నిలిస్తే 56 మందికి నోటా కంటే తక్కువ ఓట్లు రావడం విశేషం. కొన్ని నియోజకవర్గాల్లో జాతీయ పార్టీల అభ్యర్థుల కంటే నోటాకే ఎక్కువ ఓట్లు పోలైన పరిస్థితి కనిపిస్తోంది. 2014లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 100 మంది అభ్యర్థులు పోటీ చేయగా 73 మంది అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు పోలయ్యాయి. 2014లో అత్యధికంగా మాచర్ల నియోజకవర్గంలో 915 ఓట్లు నోటాకు పడితే, అత్యల్పంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో 438 ఓట్లు నోటాకు పోలయ్యాయి. 2019లో అత్యధికంగా గురజాల నియోజకవర్గంలో 2,062 ఓట్లు నోటాకు పడితే అత్యల్పంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో 897 ఓట్లు నోటాకు పోలయ్యాయి.

గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో నోటాకు పోలైన ఓట్లు

నియోజకవర్గం	2014	2019
పెదకూరపాడు	600	1,397
చిలకలూరిపేట	438	897
నరసరావుపేట	613	1,019
సత్తెనపల్లి	594	1,244
వినుకొండ	656	1,942
గురజాల	479	2,062
మాచర్ల	915	1,914
మొత్తం	4,295	10,475

వలంటీర్లపై విషం కక్కిన విపక్షం

శాసనమండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న విప్ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని విపక్షాలకు తెలిసిపోయిందని శాసనమండలి విప్, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. అందుకే ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేపడుతున్నారని, అందులో భాగంగానే వలంటీర్లు పింఛన్ ఇవ్వడానికి వీల్లేదంటూ పదే పదే ఇటు కోర్టులో అటు ఎన్నికల కమిషన్‌కు పిటీషన్లు పెట్టారని విమర్శించారు. బృందావన్‌గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులను ఇక్కట్లకు గురిచేసే ఈ విపరీత పోకడలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారనీ.. రానున్న ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమాజ సేవ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన సేవకులు వలంటీర్లని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా వలంటీర్లు కరోనా సమయంలో అందించిన సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. గతంలో సంక్షేమ ఫలాలు పొందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణం చేయాల్సి వచ్చేదని, పచ్చ చొక్కా ధరించిన వారికి మాత్రమే లబ్ధి చేకూరేదని అన్నారు. వలంటీర్ వ్యవస్థ ఏర్పడిన తర్వాత ప్రజలకు ఆ ఇబ్బంది తొలగిపోయిందని చెప్పారు. చంద్రబాబు ఏజెంట్ కుహనా మేథావి ముసుగులో ఎలక్షన్ కమిషన్‌కి పిటీషన్ పెట్టి వలంటీర్లు పింఛన్ ఇవ్వకుండా చేశారన్నారు. ఇది ఎవరికి నష్టమో ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజ్ఞులైన ప్రజలతోపాటు ప్రజాస్వామ్యవాదులు ఆలోచన చేయాలని అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎం.శేషగిరిరావు, జిల్లా చైర్మన్ దేవానంద్, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీనివాసరావు, దళిత మేథావి ముత్యం, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పి. చైతన్య, రబ్బాని ఉన్నారు.

చంద్రబాబుకు దళితులు, పేదలంటే చిన్నచూపు

గుంటూరు రూరల్: చంద్రబాబుకు మొదటినుంచి దళితులన్నా, పేదలన్నా చిన్నచూపని వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల సుందర్ రెడ్డి తెలిపారు. శనివారం పెదపలకలూరులో మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు ఎంఏ బీఈడీ చదివి కుటుంబ పోషణ కోసం టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న వీరాంజనేయుల నీతి నిజాయితీ, కష్టపడే తత్వం, సేవా తత్పరతను మెచ్చి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించారన్నారు. అటువంటి వీరాంజనేయులను కించపరుస్తూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. చంద్రబాబుకు నీతిగా నిజాయితీగా ఉండే పేదలంటే నచ్చదని, అందుకే రానున్న ఎన్నికల్లో కార్మికులంతా బుద్ధి చెప్పాలన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధి డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్స్‌చే స్త్రీ/పు॥ లకు కార్‌డ్రైవింగ్, స్త్రీలకు టూ వీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ☎9297309612, 9347807270

EDUCATION

■ Direct Exams April-2024, B.Tech, M.Tech, Diploma (EEE, ECE All), B.Sc, M.Sc, M.B.A, MCA, BMLT, BPT, B.Lisc, M.Lisc, B.Sc (Agriculture), Post B.Sc (Nursing) 7386406839

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ☎8008145999

■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs / Back Logs) from recognised Universities. Exams in Apri/May. Cont: ✆ : 73383 76874

COACHING

■ షార్ట్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్ పేట, గుంటూరు. 7396755801, 7386551911

REAL ESTATE

■ మార్కాపురం - హైదరాబాద్ హైవేకి దగ్గర్లో నవ్య సాయి ప్రాజెక్ట్ 22 సెంట్లు (1065 గ॥) 100 ఎర్ర చందనం మొక్కలతో కేవలం గ॥ 750/- లకే. వెంటనే సంప్ర॥ ☎9676350822

■ గుంటూరు,విజవాడ, Hyd, మంగళగిరి,కాజా, పెదకాకాని, గోరంట్ల,లాం, GPR,జనచైతన్య, రామకృష్ణ, OKసిటీ,మోహసిటీ, రాజధాని ఫ్లాట్స్, పొలాలు అ/కో స్పాట్‌రిజిస్ట్రేషన్ ☎8639001165, 9849473838

■ గుంటూరు దూరంలో కొండవీడు AP Tourism ప్రాంతం నందు గజం 3999. EMI కలదు.Spot Registrationస్విమ్మింగ్‌పూల్,100గజంలో మోడల్ ఫార్మ్ హౌస్. కావలసినవారు ☎8985666894, 7093328674

■ గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ, & జనచైతన్య ఫ్లాట్స్ & పొలములు & UDA అప్రూవ్డ్ ఫ్లాట్స్ అ/కొ, సం॥ 9848986831, మీ మన్నెం లతీష్ గౌడ్

■ గుంటూరు అమరావతిరోడ్డులో వెంచర్‌కి, పొలములు, అమ్మదలచిన వారు మరియు ఫ్లాట్స్, అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారుసం॥8500533555, 8887055599

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైనా ఫ్లాట్స్ అ/కొ జనచైతన్య ఫ్లాట్స్ మా ప్రత్యేకత.7382396677

FLAT FOR SALE

■ తెనాలి గాంధీనగర్ నందులపేటలోని వెంకటేశ్వర ప్లాజ 1వ ఫ్లోర్ (75-0 Sft) పూర్తి వాస్తుతో అన్ని సౌకర్యాలు గల ఫ్లాట్ అమ్మబడును.7671818835, 9298359470

■ 4250 Sq. Feet 4BHHKDY + 3 Cars Parking Flats for Sale, Near Kanakadurgamma Vaaradhi, Tadepalli. Phone: 9246495788 / 99

■ FLAT FOR SALE: Bhavan's Iconic - RTC Colony 5th Lane, Near Kanna School, RTC Bus Stand, Guntur. 2BHK Flat 29,000/- Ph: 9154422222

■ పిడుగురాళ్ళ కళ్యం టౌన్‌షిప్‌లో 504 చ॥గ॥ విస్తీర్ణంలో దక్షిణ, పడమర కార్నర్ Plot ఒకటి మరియు ఇదే టౌన్‌షిప్‌లో 220 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ Plot ఒకటి మరియు 1450 చ॥అ॥ 2 BHK Flat ఒకటి అమ్మకానికి కలవు. ఆసక్తిగల నిజమైన కొనుగోలు దారులు వెంటనే సంప్రదించండి. ✆ 9492708632

■ గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 9వ లైను మెయిన్‌రోడ్‌లో పాయింట్ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft. గల ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మబడును. 9246968855

■ గుంటూరు మారుతీనగర్ మెయిన్‌రోడ్డు వర్షిత డెవలపర్స్ వారి వర్షిత ఆధ్యాలో నూతనంగా అత్యంత నాణ్యతతో నిర్మించిన 2615 చ॥అ॥లు గల ప్రోజెక్ట్ ఒక్క ఫ్లాట్ మాత్రమే 1st and 2nd Floors అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9849091491, 7704049999

■ గుంటూరు కొత్తపేట నందు అన్ని సౌకర్యాలతో నూతనంగా నిర్మిస్తున్న తూర్పు పడమర ఫేసింగ్ గల 1365 Sft, 2BHK ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్రదించండి. 9703888477, 7702325888

HOUSE FOR SALE

■ రాయన్నపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ 200గ॥ ఈస్ట్‌ఫేసింగ్ ఇల్లు అమ్మబడును. 80 లక్షలు. సంప్ర॥ ☎9492901788

■ గుంటూరు సిటీ అమరావతి రోడ్ కిడ్ గ్రీన్ వ్యాలీ సమీపంలో 215 చ॥గ॥ స్థలం డూప్లెక్స్ లేక G+1 ఇండిపెండెంట్ హౌస్ 2500 చ॥అ నుండి చ॥అ॥ 6200/- గ్రౌండ్ వాటర్, మున్సిపల్ లైన్, బ్యాంక్‌లోన్. ఫోన్ 9849510021

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ సంతోష్‌నగర్ 2వలైను ఇళ్ళ మధ్యలో ఉన్న 192 చ॥గ॥ (దక్షిణం ఫేసింగ్ 30x57) స్థలం అమ్మబడును. చ॥గ॥ 35000/-లు గుంటూరు. 9885043899

■ గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ ఫేస్-2 శ్రీరామ్‌నగర్‌లో ఇళ్ళకి మధ్యలో మెయిన్ రోడ్ దగ్గరగా పడమర ఫేసింగ్ కలిగిన 300 గజాలు స్థలం అమ్మబడును. సంప్ర॥ 9490185765

■ ప్రత్తిపాడు-గొట్టిపాడు మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో హౌసింగ్ ప్లాట్లు, ఇన్వెస్ట్‌మెంట్ కోసం, కోస్టల్ హైవేస్ కనెక్టివిటీ గల రోడ్ ఫేసింగ్ వెంచర్ చ.గ. 6,500/- స్పాట్ రిజిస్ట్రేషన్. 93900 37605

■ అమరావతిరోడ్డు ID హాస్పిటల్ ఎదురు రోడ్డు బాలాజీనగర్ 7వ లైను "30" వెడల్పు "53" లోతు దక్షిణము ఫేసింగ్ 176 గజములు గల 3 ముక్కలు అమ్మబడును. 9705483244, 8374408440

■ గుంటూరుకిఒంగోలులో ఫ్లాట్స్/కొ.మేడరమెట్ల 150ఎ,గజం6000, బాపట్ల100ఎకిసార్స్‌వెంచర్ గజం12000,కంతేరు గజం8000,లాం&తాడికొండ గజం9000, అద్దంకి దగ్గర 22సెంట్లు 96 శ్రీగంధం మొక్కలు 6.5 లక్షలు.సం.✆9390451999

TO-LET

■ గుంటూరు కొరిటిపాడు హనుమయ్యనగర్ మెయిన్‌రోడ్ నందు గ్రౌండ్‌ఫ్లోర్+ ఫస్ట్‌ఫ్లోర్ తూర్పు ఫేసింగ్ గల ఇల్లు కమర్షియల్ కానీ/ రెసిడెన్సియల్ కానీ అద్దెకి ఇవ్వబడును. Cont: 9441121025

■ గుంటూరు బ్రాడీపేటలో అధునాతన వసతులతో 40 రూములు గల హాస్టల్ నూతన భవనము with అటాచ్డ్ బాత్రూమ్స్ భవనము అద్దెకు కలదు. Ph: 8885133399

■ గుజ్జనగుండ్ల కరెంట్ ఆఫీస్ ఎదురు మయూరి నందనం, 3bhk, 1st ఫ్లోర్, వాస్తు, సోలార్, సెమీ ఫర్నిష్డ్ అన్ని వసతులతో అద్దెకు కలదు. 9354289136

■ కొత్తపేట కుర్రల్ హాస్పిటల్‌రోడ్డులో డా॥ కవిత హాస్పిటల్ ఎదురుగా ఉన్న బిల్డింగ్‌లో 2nd ఫ్లోర్ House, Lady Students & ఫ్యామిలీకి అద్దెకు ఇవ్వబడును ☎7981988172, 9908904515

TOLET COMMERCIAL

■ తెనాలి, నెహ్రూ రోడ్, డా॥ కోటి నాగయ్య హాస్పిటల్ దగ్గర కాంప్లెక్స్‌లో షాపులు, గోడౌన్స్ ఆఫీసులకు అద్దెకు కలవు ☎8490724125, 8491673141

WANTED FLATS

■ గుజ్జనగుండ్ల నుండి పలకలూరు రోడ్‌లో & ఇన్నర్ రింగ్‌రోడ్ నుండి రెడ్డిపాలెం రోడ్‌లో ప్రముఖ విద్యాసంస్థకి 15,000 Sft లేదా 150 సెంబర్ల కెపాసిటీ గల 10 నుండి 15 ఫ్లాట్లు గల అపార్ట్‌మెంట్స్ (2) కావలెను. ✆ 9441267676

SERVICES

చెదల నివారణ

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ An ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నం బజారు, గుంటూరు. 8978672824, 9848131213

BUSINESS OFFER

■ స్మాల్ ఇన్వెస్ట్‌మెంట్‌తో మీ ఇంటివద్దే ఫిక్స్ /డబుల్ ప్రాఫిట్ సంపాదించండి. నిరుద్యోగులకు, మార్కెటింగ్ లీడర్స్, మహిళలకు చక్కటి ఉపాధి అవకాశం. ఫోన్ 7013544075, 7416087357

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్4-1/2, 6-1/2,7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా LVT షాప్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

WATER PROOFING

■ బాత్రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్ టాంక్స్, సంప్స్ ఎటువంటి బిల్డింగ్ లీకేజైనా అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. సంప్ర. ✆ 95817 33666, 99859 03050, 91822 01348

WANTED

■ గుంటూరు, పట్టాభిపురంలోని ట్రాన్స్ మీడియా ఫైబర్ నెట్ నందు పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను. అ:10th జీ:9000. సంప్ర॥ ☎7386800033

■ గుంటూరు సిటీలోని S K Pixel Media నందు పనిచేయుటకు కంప్యూటర్ వచ్చిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. వ:30సం॥లోపు.సంప్ర ☎9949928945

■ గుంటూరు సిటీ నందు పని చేయుటకు అనుభవం గల నర్సింగ్ సిబ్బంది కావలెను. సంప్ర॥ ☎9912696347

■ Mom & Daughters బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు లేడీ బ్యూటీషియన్ & వాచ్‌మెన్ కావలెను. మంచిజీతం. పోస్టల్ కాలనీ 3వలైను, అమరావతిరోడ్, గుంటూరు ☎9160589272

■ Viswasanthi English Medium High School Bhattiprolu, Bapatla (Dt). Wanted Teachers (Tri/ Exp) for Higher Classes English, Maths, Physical Science, Salary: 15-20,000/-, IIT Faculty Maths, Physics Chemistry, Salary: 25-30,000/- Fluency in Must. Quarters will be Provided for Non Locals Confirm your Visit on ✆ 9490847464, 9505653322, mail your resume to vsemschool@gmail.com

■ ప్రముఖ సంస్థలలో పనిచేయుటకు ఐంట్స్ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం॥ పేరేచర్ల నందు డ్యూటీ-12 గం॥ పెదకాకాని నందు అర్జంట్‌గా కావలెను. సంప్రదించండి. ✆ 8106220281

■ 10th, ఇంటర్, డిగ్రీ చదివిన స్త్రీలకు ఫ్రీగా అల్యూమ్ డిజైనింగ్ వర్క్ నేర్పించబడును. నో ఫీజ్, వర్క్ నేర్పించి జాబ్ ఇవ్వబడును. జీ:10,000/-, 4వలైను, లక్ష్మీపురం సంప్ర॥ 7093333233

■ Wanted Free Lanching Marketing Executives to work with a reputed rehabilitation institute part time, Location: Guntur, Bapatla, Palnadu, Prakasam, Salary : upto 15k-30k Good opportunity for students

■ Female telecallers in educational service full & fart time house wife also qualification degree/ B.Tech, salary 9000 to 12000. contact: 8801416385, 7075212233

■ అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ Age: 25-45 years only men's ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం+ ESIC+ PF కలవు. ✆ 91000 28528

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు హెల్పర్లు, వార్డెన్లు, టీచర్లుగా పనిచేయడానికి 35 సం॥లోపు స్త్రీలు కావలెను. ఉచిత వసతి మరియు భోజన సౌకర్యం కలదు. సంప్ర: 9390403143

■ క్యాంపస్ ఇన్‌ఛార్జీలు, క్లాసు ఇన్‌ఛార్జీలు, హాస్టల్ ఇన్‌ఛార్జీలు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతము: 10000/- నుండి 20000/-వరకు ఇవ్వబడును. (ఉచిత వసతి కల్పించబడును) విద్యార్హతలు: Inter Above, వయస్సు: 21+, పనిచేయు స్థలం: మాస్టర్‌మైండ్స్, గుంటూరు. 92487 33372

■ గుంటూరు, బ్రాడీపేట నందు ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు 40 సం॥ లోపు వాచ్‌మెన్ కావలెను. (వసతి కల్పించబడును) సం: 8686556126

■ గుంటూరు ఆటోనగర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన స్టోర్ ఇంచార్జి కావలెను. Time: 9 am- 9 pm. 99663 99778

■ గుంటూరు IJM దగ్గరలో లేడి టైలరింగ్ షాపులో Experience Tailors, Masters, Latest Designors కావలెను. గుడ్ శాలరీ. 9440472229

■ గుంటూరు సిటీలోని బజాజ్ ఫైనాన్స్ నందు CDలోన్స్‌లో సేల్స్‌ఆఫీసర్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీ:14,000- 25000/- అర్హత: డిగ్రీ. 9703058850, 7337574462, 6300580696

■ టెన్త్,ఇంటర్,డిగ్రీ,బి.టెక్ చదివిన స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, అర్థమాటిక్, రీజనింగ్, కంప్యూటర్ DCA, DTP,టాలీ,C,జావా,పైథాన్ ఫ్రీగానేర్పి జాబ్ ఇవ్వబడును. బ్రాడీపేట, గుంటూరు. 86390 24439

■ ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు టీచర్స్, రిసెప్షనిస్ట్, P.R.O's కావలెను. మంచిజీతం. సంప్ర: 9848179508

■ గుంటూరు ఓల్డ్‌క్లబ్ రోడ్‌లోని ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. జీ: 8000/-. సంప్ర: ✆ 6302243437

■ బాపట్ల లక్ష్మీశ్రీనివాస సుజికి షోరూం నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్-4, మెకానిక్-4, హెల్పర్స్-2 సర్వీస్ అడ్వైజర్-3, కంప్యూటర్ ఆపరేటర్-1, స్పేర్ పార్ట్ ఇన్‌చార్జ్.లోకల్‌వారికిప్రాధాన్యత.9246498115

■ Eightk Telefilms india p.Ltd వెబ్ పేజి నందు బ్యాక్ అండ్ డెవలపర్ కంటెంట్ రైటర్, ఫొటోషాప్ డిజైనర్ కావలెను. పెదపలకలూరు రోడ్, గుంటూరు. 7799888837

■ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు తెలుగు ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. పాతగుంటూరులో మాత్రమే. సంప్ర॥ ☎9347565863

■ Guntur Arundelpet 4/2 Digital Print UV నందు పనిచేయుటకు Adobe Photoshop లో అనుభవం గల డిజైనర్స్ కావలెను. సంప్ర: 93941 58000

■ కమమూరి హాస్పిటల్‌లో పనిచేయుటకు ICU, NICU, WARDS వార్డు నందు అనుభవం గల B.Sc, GNM, ANM, Nursing Staff (F) సెక్యూరిటీ గార్డ్స్ (F) కావలెను. ✆ 9505523388, 9962462441

■ గుంటూరు మ్యారేజి బ్యూరో ఆఫీస్ నందు పనిచేయుటకు మహిళా టెలికాలర్స్ కావలెను. జీతం: 12k నుండి 15k, అర్హత: ఇంటర్ ఆపైన, డేటాఎంట్రీ వచ్చి ఉండాలి. సంప్ర: సెల్: 9393763666

■ శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. జీతం: 13k-18k భోజనము, రూము ఉచితం. 24/7 కస్టమర్ సర్వీస్ చేయబడును. HH హోమ్‌కేర్ సర్వీసెస్ ✆9154802910, 9154802911

■ స్కూల్ మరియు కాలేజీ నందు పని చేయుటకు అనుభవం గల టీచర్స్, ఆఫీస్ స్టాఫ్, PRO 4 no's కావలెను. అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. 7386706839, 7780494333

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలోగల స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్సు కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజనం కలదు. 9848091341, 9966701329

■ GGఫైనాన్షియల్ సర్వీసెస్ నందు లోన్స్ చేయుటకు టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, రియల్‌ఎస్టేట్ ఏజెంట్లు మరియు LIC ఏజెంట్లను F/T, P/T పని చేయుటకు 6300801289, 9700242299

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి డోర్ టు డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 12000+ సంప్ర: 7205583999, 9030110144

■ శ్రీ బాలాజీ హాస్పిటల్, గుంటూరు నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్, బిఫార్మసీ చదివిన ఫార్మసిస్ట్, B.Sc GNM చదివిన నర్సింగ్ స్టాఫ్ కావలెను. అకామిడేషను, మంచి జీతం. 8328594637

■ తెనాలిలోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Tally నందు అనుభవం గల అకౌంటెంట్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. M/F ఆకర్షణీయమైనజీతం ☎8686935606

■ బోయపాలెం, వంకాయలపాడులోని ప్రముఖ పోల్స్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు Tally నందు అనుభవం గల అకౌంటెంట్ & సూపర్ వైజర్స్ కావలెను. మంచిజీతం ☎8686935606

■ ఉచిత కంప్యూటర్ శిక్షణ: Basics, MS Office, DTP, DCA, PGDCA, TALLY, TYPING స్పోకెన్ ఇంగ్లీష్, ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 9059845188, 9346594659

■ శ్రీరామ్ ఫైనాన్స్, నరసరావుపేట బ్రాంచ్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన మహిళా క్లర్క్ కావలెను. అర్హత: డిగ్రీ/30సం॥లోపు వారు సంప్రదించగలరు. 8502008459

■ Wanted Accountant in a Reputed spices company. Qly: Any Degree with Tally ERP 9 Exp: 2 yrs, Guntur. Cell : 98461 05745. MaiL : Shanker.divyaspices@gmail.com

■ సెక్యూరిటీ గార్డ్స్ తెనాలి,బాపట్ల, గుంటూరు, చీరాలలో కావలెను. 12గం॥ డ్యూటీ. 45సం॥ లోపు వయస్సు ఉండాలి. మగవారు మాత్రమే. సంప్ర: 72880 04466, 98893 28386

■ MNC బ్యాంకులలో కాంట్రాక్ట్‌పై పనిచేయుటకు M/F స్టాఫ్ కావలెను. Qly: M.Tech, B.Tech, MCA, MBA, M.Com, B.Com, గ్రాడ్యుయేట్స్. జీతం: 25K to 35K ✆ 93816 39758

■ ఇంట్లో పనికి 50 సం॥లోపు స్త్రీలు, 30 సం॥లోపు బోయ్స్ కావలెను. సింగిల్‌గా ఉండే బ్యాచిలర్స్ లేడీస్, బోయ్స్‌కి రూమ్ అద్దెకు ఇవ్వబడును. ✆ 89776 71978

■ తెనాలి దగ్గర దుగ్గిరాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. క్యాంటీన్ సదుపాయం, వీక్లీ ఆఫ్ కలదు. ✆ 92980 11777, 98489 77496

■ ముసలివారికి, మంచానపున్నవారికి సర్వీస్ చేయుటకు అనుభవం, నమ్మకం గల (M/F) కేర్‌టేకర్స్, ఇంటిదగ్గర వుండేలా విజయవాడకి కావలెను. భోజనం+జీతం ✆ 91608 35559, 82478 73428

■ Wanted Diplomo Civil Engineer. to work in Bank Valuers office Guntur. Resume sent to Whatsapp. Ph : 95057 99599

■ Required Electrical Contractors - IRP Infra Tech Pvt Ltd, a Leading Telecom Infrastructure Company is looking for ELECTRICAL CONTRACTORS to Execute Earthing & Electrical Works in Ground Based Telecom Towers in Various Locations of Andhra Pradesh. Interested Contractors Apply by E-mail to electirp24@ gmail.com or Contact ✆ 91604 42234, 83098 81908

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు /నర్సులు కావలెను. జీతం 18000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ఫోన్ 8019117633 / 6302532832

■ ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు చూపించబడును. Ph: 9063782378/ 7997997365

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకువర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073

ఆర్యవైశ్యులకు అండగా ఉంటున్నాం..!


ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో అభ్యర్థి కరణం వెంకటేష్‌ను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు


నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కరణం బలరాం, అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్, గీత దంపతులు

ఆత్మీయ సమ్మేళనంలో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల టౌన్: ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా తన తండ్రి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, తాను అండగా ఉన్నామని.. భవిష్యత్‌లో కూడా వారికి తోడుంటామని వైఎస్సార్ సీపీ చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని ఈపురుపాలెం గ్రామంలోని వాసవీ కన్యకాపమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలతో పాటుగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులంటే తనకు, తన తండ్రి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తికి ఎనలేని అభిమానమని చెప్పారు. వ్యాపారం, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా మేము అన్ని వేళలా అందుబాటులో ఉన్నామని పేర్కొన్నారు. గతంలో జరిగిన దురహంకార పాలన గత ఐదేళ్లలో జరగలేదని ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా భరోసా కల్పించిన కరణం కుటుంబానికి ఆర్యవైశ్యులతో ఆత్మీయ అనుబంధం ఉందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అందరు వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను చేసుకునేందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. చీరాల్లో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అన్ని సామాజిక వర్గాలకు అందించి అండగా నిలిచామన్నారు. వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలు సంక్షేమంగా ఉంటారని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. అనంతరం వెంకటేష్‌ను ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించడంతోపాటుగా తమ ఆర్యవైశ్య సామాజికవర్గం అంతా కరణం కుటుంబానికి మద్దతిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కె.కాశీవిశ్వనాథం, బి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, కె.శేషగిరిరావు, జి.పున్నారావు, నాగేశ్వరరావు, రవితోపాటుగా మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, పార్టీ నాయకులు బిట్రా శ్రీను, పి.నాగేశ్వరరావు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

చీరాల నియోజకవర్గ ప్రజలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి చీరాలను సుందరంగా తీర్చిద్దేందుకు నిత్యం అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ తెలిపారు. మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాన్ని పండితుల మంత్రోచ్ఛరణలతో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్, గీత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. కొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాన్ని నిర్మాణం చేశామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చీరాల, వేటపాలెం మండల పార్టీల అధ్యక్షులు అంకాళరెడ్డి, సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆర్‌బీకేల చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి



బల్లికురవ: లారీ అదుపుతప్పి పంట కాలువలో బోల్తా పడిన ఘటన శుక్రవారం రాత్రి నార్కెట్- మేదరమెట్ల నామ్ రహదారిలోని మండలంలోని వైదన గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. వివరాలు.. దుస్తుల లోడుతో లారీ వరంగల్లు నుంచి చిత్తూరు బయలుదేరింది. గ్రామ సమీపంలోకి వచ్చే సరికి లారీ అదుపుతప్పి బోల్తాకొట్టి పంట కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో డ్రైవర్ గుర్రాల సురేష్(24) అక్కడిక్కడే చనిపోయాడు. క్లీన్ పూర్ణ చంద్రరరావుకు స్వల్పగాయాలయ్యాయి. సురేష్‌ది తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా మల్లాపల్లె గ్రామం. క్లీనర్ ఫిర్యాదు మేరకు బల్లికురవ పోలీసు స్టేషన్ ఏఎస్‌ఐ సీ బాలకృష్ణ కేసు నమోదు చేశారు. సురేష్ భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య




బల్లికురవ: మద్యానికి బానిసైన ఓ యువకుడు మద్యంలో ఎలుకల మందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 30 గంటలు మృత్యువుతో పోరాడి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. బల్లికురవ పోలీసు స్టేషన్ ఏఎస్‌ఐ బండి శ్రీనివాసరావు అందించిన వివరాలు.. మండలంలోని కొణిదెన గ్రామానికి చెందిన తన్నీరు వేణుబాబు(25)కు భార్య జ్యోతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పని చేయడం లేదని ఇటీవల తండ్రి హనుమంతరావు మందలించాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యంలో ఎలుకల మందు కలుపుకుని తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు మొదట చిలకలూరిపేట వైద్యశాలకు అక్కడ నుంచి గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి చనిపోయాడు. తండ్రి హనుమంతరావు ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ కేసు నమోదు చేశారు.

ఆటోను ఢీకొట్టిన బైకు..

బల్లికురవ: ఆగిఉన్న ఆటోను బైకు ఢీకొట్టడంతో తండ్రి, కుమార్తె గాయపడిన ఘటన శనివారం మేదరమెట్ల-నార్కెట్‌పల్లి నామ్ రహదారిలోని మండలంలోని రామాంజనేయపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. పంగులూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన శోంఠి వీరాంజనేయులు కుటుంబ సభ్యులతో కలిసి అత్తగారి ఊరైన పల్నాడు జిల్లా ఈపూరు మండలం బొల్లాపల్లి వెళ్తున్నాడు. గ్రామ సమీపంలో ఆగి ఉన్న ఆటోను బైకుపై వెళుతున్న వీరాంజనేయులు ఢీకొట్టటంతో వీరాంజనేయులతో పాటు కుమార్తె నవ్యకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న వలంటీర్ రమేష్‌బాబు క్షతగాత్రులను ఊరిలో ప్రథమ చికిత్స చేయించాడు. అనంతరం హైవే అంబులెన్స్‌లో ఉన్నత చికిత్స కోసం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

జాతీయ చిత్రలేఖనం పోటీల్లో టీచర్‌కు ప్రథమ స్థానం


జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించిన ఆర్ట్


వెంకటేశ్వర్లు

జే పంగులూరు: జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ఉపాధ్యాయుడు సత్తా చాటారు. విజయవాడలో స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన జాతీయస్థాయిలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'పిచ్చుకను రక్షించుకుందాం' నినాదంతో పోటీలు నిర్వహించగా పోటీలకు జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కేరళ, ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి కళాకారులు పాల్గొన్నారు. డ్రాయింగ్ ప్రదర్శనలో 370 చిత్రాలు ఈ పోటీల్లో ప్రదర్శనలో ఉంచారు. వీటిలో మండలంలోని ముప్పవరానికి చెందిన డ్రాయింగ్ మాస్టార్(యజ్ఞ ఆర్ట్స్ అకాడమీ) తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు గీసిన బొమ్మ మొదటి స్థానం గెలుచుకుంది. ప్రస్తుతం డ్రాయింగ్ మాస్టార్ వెంకటేశ్వర్లు కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. జాతీయ స్థాయిలో ఘనత సాధించిన డ్రాయింగ్ మాస్టార్‌కు పాఠశాల హెచ్‌ఎం అనిత అభినందించారు.

ఇరువర్గాలపై కేసు నమోదు


ఇసుక రీచ్ వద్ద ఘర్షణ పడుతున్న స్థానికులు

మున్నంగి(కొల్లిపర): మండలంలోని మున్నంగి గ్రామ సమీపంలో కృష్ణా నది ఇసుక రీచ్ వద్ద అదే గ్రామం ఎస్సీ వర్గానికి చెందిన ఇరువర్గాలు ఒకరిపై దాడులు చేసుకున్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన వేమూరి బాలరాజు, వేమూరి అశోక్, వేమూరి రాజేష్ తదితరులు ఇసుక తీయటం వలన భూగర్భజలాలు అడుగంటుతున్నాయనీ, కావున తవ్వకాలు నిలిపివేయాలని ఇసుక తరలిస్తున్న లారీలు, ట్రాక్టర్లులను అడ్డుకున్నారు. దీంతో రీచ్ వద్ద పనులు చేస్తున్న అదే గ్రామానికి చెందిన వేమూరి మోషే, వేమూరి చింతయ్య, వేమూరి అంజి ఇసుక లారీలు ఆపవద్దు అంటూ వచ్చిన వారిపై దాడికి దిగారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు కత్తులు, రాడ్డులు, ట్రాకర్లతో దాడులు చేసుకున్నారు. ఈ దాడులలో ఇరువర్గాలు గాయపడ్డారు. దాడిలో వేమూరి బాలరాజు తీవ్రంగా గాయపడగా వైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ ఆర్.రవీంద్రరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తనిఖీల్లో రూ. కోటికి పైగా స్వాధీనం

గుంటూరు వెస్ట్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకూ ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు రూ.1.30 కోట్ల విలువైన నగదు, మద్యం ఇతర వస్తువులను సీజ్ చేశారని కలెక్టర్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో రూ.2.44 లక్షలు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో రూ. లక్షకు పైగా నగదుకు సరైన ఆధారాలు చూపకోవడంతో దానిని కూడా సీజ్ చేశామని పేర్కొన్నారు.